హామీల అమలుకు సరిపడని బడ్జెట్లు

- అంకెల గారెడితో మోసం
- పేదలను విస్మరించటమే పాలకుల లక్ష్యం
- కేంద్ర రాష్ట్ర బడ్జెట్లపై రౌండ్‌టేబుల్ సమావేశంలో వామపక్ష నేతలు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

ఎన్నికల సమయంలో ప్రజలకు అలవిగాని హామీలిచ్చి, బడ్జెట్లో మాత్రం ఆ వాగ్దానాల అమలుకు తగిన నిధులు కేటాయించకుండా అంకెల గారడీతో జనాన్ని మోసం చేయటం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రివాజుగా మారిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ విమర్శించారు. ఆ పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 'కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లు ప్రజలకిచ్చిన వాగ్దానాలు' అనే అంశంపై సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ అబ్బాస్ అధ్యక్షతన శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వామపక్షాలతో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నెల్లికంటి సత్యం, సిపిఐ(ఎంఎల్ ఎన్‌డీ) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వెంకటేశ్వరరావు, సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం అన్మేశ్, ఎంసిపిఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి జి రవి, ఎస్‌యుసిఐ(సి)రాష్ట్ర కార్యదర్శి మురారి, ఆర్ఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి జానికి రాములు, ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు ప్రసాద్ మాట్లాడారు. ఈ సందర్భంగా జాన్ వెస్లీ తీర్మాణాన్ని ప్రవేశ పెడుతూ మాట్లాడారు. కార్పొరేట్ ప్రయోజనాలు కాపాడే లక్ష్యంతోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన బడ్జెట్ ప్రతిపాదనలున్నాయని చెప్పారు. ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేసే విధంగా వాటిని సవరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన వాటా, విభజన హామీల అమలు, అందుకు తగిన విధంగా కేటాయింపులు లేవని చెప్పారు. బుధవారం శాసన సభలో ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్‌ను రూ.3,04,865 ప్రతిపాదించారనీ, గతేడాది రూ. 2,91,059 కోట్లు ప్రతిపాదించి, రూ.2,65, 934 కోట్లకు తగ్గించారని గుర్తు చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన బడ్జెట్‌లో ప్రజల అవసరాలు నెరవేరే అవకాశం లేదన్నారు. మహాలక్ష్మి పథకానికి అర్హులైన వారు రాష్ట్రంలో సుమారు 1.10కోట్ల మంది ఉంటే..50శాతం కుటుంబాల మహిళలకు రూ. 20వేల చొప్పున ఇచ్చినా..ఏడాదికి రూ. 10,008 కోట్లు కావాల్సిన అవసరముందన్నారు. కానీ..ఈ బడ్జెట్‌లో కేవలం రూ.4,206 కోట్లు మాత్రమే కేటాయించటం విడ్డూరంగా ఉందన్నారు. ఇండ్లు లేని వారు సుమారు 30లక్షల మంది ఉన్నారనీ, వీరందరికీ ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని కేటాయించిన నిధులతో ఎలా పూర్తి చేస్తారని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని సంపూర్ణంగా అమలు చేస్తామంటూ వ్యవసాయ కూలీలను నమ్మబలికి బడ్జెట్ ప్రతిపాదనల్లో మాత్రం మొండి చేయి చూపారని విమర్శించారు. గృహజ్యోతి, చేయూత, రైతు భరోసా తదితర పథకాలు, వాగ్దానాల అమలుకు అరకొర నిధులు కేటాయించి, ఇది ప్రజారంజక బడ్జెట్ అని ఊదరగొడుతున్నారని విమర్శించారు. ఇది పూర్తిగా సంపన్నుల లాభాలను పెంచి పేదలకు బికారులుగా చేసే బడ్జెట్ అని చెప్పారు..



సమావేశంలో మాట్లాడుతున్న జాన్‌వెస్లీ

కార్మిక వర్గం పట్ల నిర్లక్ష్యం : సత్యం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన బడ్జెట్ కార్మిక వర్గం పట్ల నిర్లక్ష్యాన్ని ప్రదర్శించాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, ఎమ్మెల్సీ నెల్లికంటి సంత్యం చెప్పారు. పెట్టుబడిదారుల, కార్పొరేట్ శక్తుల లాభాలే వారికి ముఖ్యమని తెలిపారు. బిజెపియేతర రాష్ట్ర ప్రభుత్వాలపై కేంద్ర కక్ష సాధింపు ధోరణితో వ్యవహరించటం ప్రమాదకరమన్నారు. రాష్ట్రంలో కూడా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ లేదని చెప్పారు.

అంకెల గారడి : ఎస్ వెంకటేశ్వరరావు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్లు అంకెల గారడీతో కూడుకుని ఉన్నాయని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వెంకటేశ్వరరావు చెప్పారు. జనాభా దామాషా, వాగ్దానాల అమలుకు అనుగుణంగా నిధులు కేటాయించకుండా మాయచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేలకు రకరకాల సౌకర్యాలు కల్పించేందుకు ఉన్న శ్రద్ధ కార్మిక, కర్షకులకు కనీస వేతనాలు పెంచేందుకు ఎందుకు లేదని ప్రశ్నించారు.

అట్టడుగు వర్గాల ప్రయోజనాలు శూన్యం :ఎం హన్మేశ్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన 2025-26 బడ్జెట్‌లలో అట్టడుగు వర్గాల ప్రయోజనాలను విస్మరించారాని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం హన్మేశ్ విమర్శించారు. అసంఘటిత రంగ కార్మికుల జీవన విధానాన్ని మెరుగు పర్చే విధంగా కేటాయింపులు లేవని చెప్పారు.

అధికారం కోసం అబద్దాలు చెప్పి..

అధికారంకోసం అబద్దాలు చెప్పి..ఇప్పుడు బడ్జెట్ కేటాయింపుల్లో ప్రజలను మోసం చేయటమేంటని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి జి రవి, ఎస్‌యుసిఐ(సీ) రాష్ట్ర కార్యదర్శి మురారి, ఆర్ఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి జానికి రాములు, పార్వర్డ్ బ్లాక్ నాయకులు ప్రసాద్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆయా తరగతులను భ్రమల్లో ముంచి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఓడ మల్లన్నలా వ్యవహరించటం తగదని చెప్పారు. రాబోయే కాలంలో ప్రజా సమస్యలపై ఉమ్మడి పోరాటాలు నిర్వహించేందుకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు.

కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు డీజీ నర్సింహారావు, జె బాబురావు, ప్రొఫెసర్ అరబండి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు, ఉపాధ్యక్షులు బి ప్రసాద్, ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్ అరుణజ్యోతి, వృత్తి సంఘాల సమన్వయ కమిటి నాయకులు పి ఆశయ్య, హైద్రాబాద్ సెంట్రల్ సిటీ కార్యదర్శి ఎం వెంకటేశ్, ఎస్‌యుసిఐ(సీ) రాష్ట్ర నాయకులు గంగాదర్ పాల్గొన్నారు.

టెన్త్ పరీక్షలు ప్రారంభం

- 99.67 శాతం మంది హాజరు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో పదోతరగతి వార్షిక పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ మేరకు ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు ఎ కృష్ణారావు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మొదటిరోజు ఫస్ట్ లాంగ్వేజ్ పరీక్షను 2,650 పరీక్షా కేంద్రాల్లో ప్రశాంతంగా నిర్వహించామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 4.95 (99.67 శాతం) మంది విద్యార్థులు హాజరయ్యారని వివరించారు. ప్రశ్నాపత్రాలకు సంబంధించి కొందరు వాట్సాప్ ద్వారా పంపించి గందరగోళం సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాస్తున్న సమయంలో ఇలాంటి వాటి వల్ల కొంత ఇబ్బంది కలుగుతుందని తెలిపారు. ఇలాంటి పుకార్లను ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శనివారం సెకండ్ లాంగ్వేజ్ పరీక్ష జరగనుంది.

గ్రీషిన్ రాకేష్‌కు ప్రఖ్యాత గణిత అవార్డు



హైదరాబాద్ బ్యూరో : ప్రపంచ వేగవంతమైన మానవ కాలిక్యులేటర్‌గా ఘనత వహించిన నీలకంఠ భాను ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ అర్థమెటిక్ ఛాంపియన్‌షిప్‌లో నగరానికి చెందిన విద్యార్థి గ్రీషిన్ రాకేష్ అరుదైన రికార్డ్ సాధించాడు. ఇందులో దేశంలోని 750 నగరాల నుంచి 6వేల మందికి పైగా విద్యార్థులు పాల్గనగా ఫైనల్ రౌండులో ఇచ్చిన సమయంలోగా 150కి పైగా ప్రశ్నలకు సమాధానాలిచ్చిన రాకేష్ ఛాంపియన్‌గా నిలిచాడు. ఈ పోటీ వల్ల లెక్కల విషయంలో తన ఆత్మవిశ్వాసం రెట్టింపైందని రాకేష్ తెలిపారు. తమ అబ్బాయికి ఛాంపియన్‌షిప్ రావడం ఎంతో సంతోషంగా ఉందని రాకేష్ తల్లి డాక్టర్ రాధిక పేర్కొన్నారు.

IN THE COURT OF MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL AT BENGALURU
MVC. No. 1301/2024 (SCCH-13)
BETWEEN : H. Modduri ...Petitioner
And : Saaji Joseph & another
...Respondents
Notice to Respondent No. 3
Khaja Huisen, S/o: P. Roshan Miya, R/at: Plot No.301, Sai Nilaya, Tower Street No. 3, Malkhajgiri, Rangareddy District, Telangana State.
Take notice that the petitioner have filed the above claim petition against the Respondents for the compensation of Rs.25,00,000/- for the grievous injuries sustained by the petitioner in Road Traffic Accident on 27-08-2023 at about 06.30 A.M., Near Yarahalli, Golapura - Gowribidanur Road, Gowribidanur Taluk, by your offending KTM Bike bearing No. KL-33-P-9308. The Respondent No.3 above named are hereby directed to appear before this Hon'ble Court either in person or through the pleader **on 23.04.2025 before SCCH-13 at 11.00 a.m.**, to defend the above case, failing which the matter will be determined as Ex-parte.
Given under my hand & seal of the court on this 20.03.2025.
By Order of the Court, Assistant Registrar, Court of Small Causes, Bengaluru.
Advocate for Petitioner :
DEVARAJAIAH .K.G., Advocate
No. 6, 2nd Floor, HMS Complex,
Cubbonpet Main Road,
Bengaluru-560002.

రాష్ట్రానికి రావాల్సిన వాటా ఇవ్వలేదు

- బడ్జెట్ చర్చలో ఎంఐఎం పక్ష నేత అక్బరుద్దీన్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కేంద్రం ఇవ్వాల్సిన పెండింగ్ నిధుల కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేస్తున్న ప్రయత్నం భేష్ అని ఎంఐఎం పక్షనేత అక్బరుద్దీన్ కొనియాడారు. శుక్రవారం శాసనసభలో బడ్జెట్‌పై చర్చలో ఆయన మాట్లాడారు. పెండింగ్ నిధులను తెచ్చేందుకు సిఎం అనేక సార్లు ఢిల్లీకి వెళ్లారని తెలిపారు. దీనిపై బిజెపి సభ్యులు కూడా దృష్టి సారించాలని కోరారు. రాష్ట్రంలో విస్తరిస్తున్న క్యాన్సర్ వ్యాధిని ఆరోగ్య శ్రీలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా మహిళలను ఆ వ్యాధి వెంటాడుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై చర్చించేందుకు ప్రభుత్వం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. పదేండ్ల బిఆర్ఎస్ హయాంలో ఒక్క రేషన్‌కార్డూ ఇవ్వలేదని విమర్శించారు. మైనార్టీ రుణాల కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం నోటిఫికేషన్ ఇవ్వడంతో ఎంతోమంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. అందులో అర్హులను గుర్తించి చెక్‌లు కూడా ఇచ్చిందనీ, అవి ఇప్పటివరకు క్లియర్ కాలేదన్నారు. అలాంటి వారు రాజీవ్ వికాస పథకానికి అర్హులు కావడం లేదని సభ దృష్టికి తీసుకెళ్లారు. రూ.60 కోట్ల ఓవర్సీస్ స్కాలర్‌షిప్స్ పెండింగ్‌లో ఉన్నాయనీ, వెంటనే డబ్బు విడుదల చేయాలని కోరారు. రాష్ట్ర హజ్ హౌస్‌లో కనీస వసతి సౌకర్యాలు కల్పించాలన్నారు. వైఎస్ఆర్ హయాంలో హజ్‌హౌస్ ఆవరణంలో కొత్త భవనాన్ని ప్రారంభించారనీ, బిఆర్ఎస్ ప్రభుత్వం దాన్ని పూర్తి చేయలేదని గుర్తు చేశారు. ఆలేరు ఎన్‌కౌంటర్‌పై విచారణ పూర్తయినప్పటికీ ఆ నివేదికను ఎందుకు బయటపెట్టడం లేదని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని భూ నిర్వాసితులకు పరిహారం చెల్లించాలని కోరారు. వక్ఫ్‌బోర్డు ఆస్తులపై చేపట్టిన సిబిసిఐడి నివేదికను బహిర్గతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL CIVIL JUDGE, (SENIOR DIVISION) NARASARAOPET.
IA No: 43/23 IN OS No:43/2021
Between:
Pasupuleti Anjaneyulu...
.... Petitioner/Proposed Party
And
Divi Nagamalleawara Rao and Other's
...Respondents.
To,
R8) Muhammad Saleem S/o Late Saleemuddin, Muslim, 27 yrs, All R/o D.No.17-8-659/39/1, Sha Colony, Dabeerpuram, Yakuthpura, Hyderabad City, Telangana State.
పై నెంబర్ దావాలో ఇందలి పిటీషనర్ తనను కూడా దావాలో ప్రతి వాదిగా చేర్చమని IA No: 43/23 గా గల పిటిషన్ వేసి ఉన్నారు. సదరు పిటీషన్‌లో మీకు ఎన్నిమార్లు శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. కావున మీరు ది. 9-04-2025 ఉదయం 10:30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ న్యాయవాది ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.
ఇట్లు.
బొల్లా సురేష్, న్యాయవాది,
నరసరావుపేట,పల్నాడు జిల్లా.

మహారాజశ్రీ రాజంపేట ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
O.S.No : 60/2015
1. మామిల్లా మణెమ్మ W/o సుబ్బారెడ్డి, (మరణించిన నందున వారి వారసులు 2 to 4)
2. మామిల్లా సుబ్బారెడ్డి S/o గంగి రెడ్డి (మరణించిన నందున వారి వారసులు 3,4)
3. మామిల్లా సుబ్రహ్మణ్యం రెడ్డి తండ్రి సుబ్బారెడ్డి,
4. మామిల్లా చంద్రశేఖర్ రెడ్డి తండ్రి సుబ్బారెడ్డి

3 మరియు 4 ఉడుంవారిపల్లి గ్రామం, పుల్లంపేట మండలం, అన్నమయ్య జిల్లా నందు నివాసం.
...వాదులు
V/s
D8. యర్రబాపు విజయభాస్కర్ రెడ్డి తండ్రి రామచంద్రారెడ్డి, ఉద్యోగి, దళవాయిపల్లి గ్రామం, పుల్లంపేట మండలం, అన్నమయ్య జిల్లా, నందు శాశ్వత నివాసం. ప్రస్తుతం హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం ఉద్యోగ రిత్య నివాసం.
...8వ ప్రతివాది
పై వాదులు, 8వ ప్రతివాది అయిన మీపై మరియు ఇతరులపై పర్మినెంట్ ఇంజక్షన్ కోరి గౌరవ రాజశ్రీ వారి కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. సదరు విషయమై మీకు ఏవైనా ఆక్షేపణలు ఉన్న యెడల మీరుగాని, మీ వకీలు గారి ద్వారా గాని 27-03-2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు గౌరవ రాజశ్రీ వారి కోర్టులో హాజరై మనవి చేసుకొనవలయును. లేనంతట మీ పరోక్షమున తీర్మానించబడునని తెలపడమైనది.
//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్టు//
పి. వల్లభరావు,
వాదిపరం వకీలు, రాజంపేట.

కూలీలతో వెళ్తున్న ఆటోను ఢీకొన్న లారీ

- ఒకరు మృతి.. మరో ముగ్గురి పరిస్థితి విషమం
- మహబూబాబాద్ జిల్లా చర్లపాలెంలో ఘటన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రెక్కాడితే గాని డొక్కాడని వ్యవసాయ కూలీ కుటుంబాలు.. ప్రతిరోజు పనుల నిమిత్తం ఏదో ఒక గ్రామానికి వెళ్లి వ్యవసాయ క్షేత్రంలో పనులు చేసుకుని సాయంత్రానికి ఇంటికి చేరుకునేవారు. రోజు లాగానే మహిళా కూలీలు మిర్చి ఏరటానికి ఆటోలో వెళుతుండగా ఎదురుగా వస్తున్న లారీని తప్పించే క్రమంలో లారీ వెనుక భాగం తగిలి బోల్తాపడటంతో ఒకరు మృతిచెందారు. మరో నలుగురి పరిస్థితి విషమంగా మారింది. ఈ ఘటన మహబూబాబాద్ జిల్లా నరసింహులపేట మండలం పెదనాగారం స్టేజీ సమీపంలో శుక్రవారం జరిగింది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తొర్రూరు మండలం చర్లపాలెం గ్రామానికి చెందిన 17 మంది మహిళా కూలీలు, ఆటో డ్రైవర్‌తో కలిపి మొత్తం 18 మంది మిర్చి ఏరటానికి మరిపెడ వైపునకు ఆటోలో బయలుదేరారు. ఈ క్రమంలో ఆటో నరసింహులపేట మండలంలోని పెదనాగారం స్టేజీ సమీపంలోకి రాగానే ఎదురుగా వస్తున్న లారీ ఢీకొట్టడంతో ఆటో పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో 17 మంది కూలీలకు గాయాలవ్వగా, ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108కు సమాచారం ఇవ్వటంతో మరిపెడ, దంతాలపల్లి, నరసింహుల పేటలో అందుబాటులో ఉన్న 108 అంబులెన్సుల ద్వారా క్షతగాత్రులను మానుకోట ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి చర్లపాలెం గ్రామానికి చెందిన గూడెల్లి అరుణ (38) మృతి చెందారు. మిగతా క్షతగాత్రులు చికిత్స పొందుతున్నట్టు ఎస్ఐ సురేష్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి ఆటోను ఢీ కొట్టిన వాహనం కోసం గాలిస్తున్నట్టు ఎస్ఐ వెల్లడించారు.

హైదరాబాద్‌లో మూడు ఇసుక బజార్ల ఏర్పాటు

- టిజిఎండిసి చైర్మన్ అనిల్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ప్రజలకు మరింత చేరువ కావడంలో పాటు చౌకగా అందించేందుకు మూడు ఇసుక బజార్లను మొదటి దశలో హైదరాబాద్‌లో ఏర్పాటు చేసినట్టు తెలంగాణ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఎరవత్రి అనిల్ తెలిపారు. త్వరలో వీటిని రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభిస్తామని తెలిపారు. హైదరాబాద్‌లోని టిజిఎండిసి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పదేళ్లపాటు ఆ శాఖకు కెసిఆర్ కుటుంబ సభ్యులే మంత్రులుగా ఉండి ఇష్టారాజ్యంగా దోచుకున్నారని విమర్శించారు. గతంలో ఇసుక డీలర్లపై ఆజమాయిషి లేకపోవడంతో ఒక్కోరోజు ఒక్కో ధర పలికేదని అన్నారు. ఫలితంగా ప్రజలు ఇసుకను బ్లాక్ మార్కెట్లో కొనుగోలు చేసే పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. 2018లో రాష్ట్ర జిఎస్‌డిపి రూ.8,65,688 కాగా 2024లో రూ.15 లక్షలకు చేరుకుందని తెలిపారు. అలాగే 2018-19లో రియల్ ఎస్టేట్ జిఎస్‌డిపి రూ.1.6,16,358 నుంచి 2023-24 కల్లా 33,71,454 పెరిగిందన్నారు. రియల్ ఎస్టేట్ మార్కెట్ పెరుగుదలకు అనుగుణంగా ఇసుక అమ్మకాలు ఎందుకు పెరగలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ సర్కార్ వచ్చిన తర్వాత ఇసుకను ప్రజలకు అందుబాటులో తెచ్చేందుకు కఠిన చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. అక్రమ రవాణాను అరికట్టేందుకు రెవెన్యూ, పోలీసులు, మైనింగ్ అధికారులు అన్ని ఇసుక రీచ్‌లను మూడు షిఫ్టుల్లో పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. ఇసుక రీచ్‌ల ఎంట్రీ పాయింట్ల నుంచి ఎగ్జిట్ పాయింట్ల వరకు సిసి కెమెరాల ఏర్పాటు చేయడంతో పాటు వాహనాలను జిపిఎస్‌తో అనుసంధానం చేసినట్టు వివరించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి వీటిని పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిజిఎండిసి ఎండి సుశీల్‌కుమార్ పాల్గొన్నారు.

బడ్జెట్‌కు పేదలను లింక్ చేయండి

- కూనంనేని సాంబశివరావు

హైదరాబాద్ బ్యూరో : రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌తో పేదలను లింక్ చేయాలని సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ప్రతి ఒక్కరినీ బడ్జెట్‌తో భాగస్వాములను చేస్తే ప్రయోజనాలు ఉంటాయన్నారు. ప్రభుత్వం ఖర్చుపెడుతున్న ప్రతిపైసాలో పేదలకు దక్కుతుందా ? లేదా ? అనేది పరిశీలించుకోవాలని సూచించారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు ఉన్న అప్పులు రూ. 70 వేల కోట్లు అనీ, ఇప్పుడవి రూ. 8 లక్షల కోట్లపైమాటేనని చెప్పారు. తాజా బడ్జెట్ రూ. మూడు లక్షల కోట్లని చెప్పారు. ఏ అభివృద్ధికి ఇది సంకేతమని ప్రశ్నించారు. అప్పు చేయకుండా రాష్ట్రాన్ని నడిపే పరిస్థితి లేదన్నారు. అప్పుల ఊబి నుంచి ఎలా బయటపడతారని అడిగారు. ఆదాయాన్ని సమకూర్చే మార్గాలను అన్వేషించాలని సూచించారు. భూముల అమ్మకానికి తాము వ్యతిరేకమన్నారు. మాఫీయా చేతిలో ఉన్న భూములను స్వాధీనం చేసుకోవాలని సూచించారు. కేంద్రం నుంచి రావాల్సిన పన్నుల వాటా కోసం పోరాడాలని కోరారు.

OFFICE OF THE RECOVERY OFFICER-I
DEBTS RECOVERY TRIBUNAL
(DEPARTMENT OF FINANCIAL SERVICES, MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA)
31-31-21, Narayana Bhavanam, Sai Baba Street, Daba Gardens, Visakhapatnam-530020

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)
RC/785/2017 **13-03-2025**
Union Bank of India (e-Andhra Bank), Tanuku Branch, West Godavari District
Versus
Mrs.Nallam Venkata Lakshmi & another
To,
(CD-1) **Sri Nallam Venkata Lakshmi, W/o. Sri Venkata Ramana,** H.No.30-6-16, Block No.30, Tanuku, Tanuku Mandal, West Godavari District.
(CD-2) **Sri Nallam Adinarayana, S/o. Sri Sai,** No.6, Sri Sai Hills, Samshiguda, Kukatpally, Hyderabad, Telangana-500072.
1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL, VISHAKHAPATNAM in **OA/305/2015** an amount of **Rs.65,15,493/- (Rupees Sixty Five Lakhs Fifteen Thousand Four Hundred Ninety Three Only)** along with pendentallite and future interest @ 11.75 % p.a. Compounded with quarterly rests from the date of application i.e. **05-05-2015** till realization / date of payment and the costs become due against you (Jointly and severally/Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of your assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **24-04-2025 at 10:30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay : -
   (a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
   (b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.
6. Attention is invited to Rule 16 of the Second Schedule to the Income Tax Act, 1961 which is reproduced below.
   16 (1) Where a notice has been served on a defaulter under Rule 2, the defaulter or his representative in interest shall not be competent to mortgage, charge, lease or otherwise deal with any property belonging to him except with the permission of the Recovery Officer, nor shall any Civil Court issue any process against such property in execution of a decree for the payment of money.
   16(2) Where an attachment has been made under this Schedule, any private transfer or delivery of the property attached or of any interest therein and any payment to the defaulter of any debt, dividend or other moneys contrary to such attachment shall be void as against all claims enforceable under the attachment.

(Given under my hand and the seal of the Tribunal, Visakhapatnam on this day 13th March 2025)
(Avasarala Anil) Recovery Officer
DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(DEPARTMENT OF FINANCIAL SERVICES, MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA)
31-31-21, Narayana Bhavanam, Sai Baba Street, Daba Gardens, Visakhapatnam-530020

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)
R.P.No.484 of 2018 in OA No.796 of 2015
Union Bank of India (e-Andhra Bank), Main Branch, Tanuku, West Godavari District
Versus
Sri Kotha Krishna Prasad & Others
To,
(CD-1) **Sri Kotha Krishna Prasad, S/o. Subbarao,** D.No.5-20, Savaram Vilage, Undrajavaram Mandal, West Godavari District-534211.
(CD-2) **Sri Nallam Adinarayana Rao, S/o. Mr.Sai,** Plot No.6, Sri Sai Hills, Samshiguda, Kukatpally, Hyderabad-500072, Telangana.
(CD-3) **Sri Mori Krishna Murthy, S/o. Gangaiah,** H.No.1-1-316, Station Road, Tadepalligudem, West Godavari District-534211
(CD-4) **Sri Kanumuri Prabhakara Raju, S/o. Narayanaraju,** H.No. 2-45, Savaram Village, Undrajavaram Mandal, West Godavari District-534211
This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL, VISHAKHAPATNAM in **OA/796/2015** an amount of **Rs.73,45,450/- (Rupees Seventy Three Lakhs Forty Five Thousand Four Hundred Fifty Only)** along with pendentallite and future interest @ 11.50 % p.a. with quarterly rests w.e.f. **12-11-2015** till realization and costs has become due agianst you (jointly and Severally / Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of your assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **08/04/2025 at 10:30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay : -
   (a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
   (b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.

(Given under my hand and the seal of the Tribunal on this date 25/02/2024)
(B.N.S.V.S.K.BANGARRAJU)
Recovery Officer

వడగండ్లతో అప్రమత్తంగా ఉండండి

- సిఎం ఆదేశాలతో సిఎస్ టెలీకాన్ఫరెన్స్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో



ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల్లో శుక్రవారం కురిసిన వడగండ్ల వాన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జిల్లా కలెక్టర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా జిల్లాల్లో పరిస్థితులను సమీక్షించారు. వడగండ్ల వాన వలన నెలకొన్న పరిస్థితులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అడిగి తెలుసుకున్నారు. ఆయా జిల్లాల యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉండి అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. రానున్న 48 గంటల్లో భారీ ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు, సూచనల నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని సిఎస్ ఆదేశించారు. ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అకాల వర్షాలతో ఉత్పన్నమయ్యే నష్టాల అంచనాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి నివేదికల రూపంలో పంపాలని ఆదేశించారు.

IN THE COURT OF MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL AT BENGALURU
MVC. No. 1302/2024 (SCCH-13)
BETWEEN : Mamatha ...Petitioner
And : Saaji Joseph & another
...Respondents
Notice to Respondent No. 3
Khaja Huisen, S/o: P. Roshan Miya, R/at: Plot No.301, Sai Nilaya, Tower Street No. 3, Malkhajgiri, Rangareddy District, Telangana State.
Take notice that the petitioner have filed the above claim petition against the Respondents for the compensation of Rs.80,00,000/- for the death of T. Lokesha in Road Traffic Accident on 27-08-2023 at about 06.30 A.M., Near Yarahalli, Golapura - Gowribidanur Road, Gowribidanur Taluk, by your offending KTM Bike bearing No. KL-33-P-9308. The Respondent No.3 above named are hereby directed to appear before this Hon'ble Court either in person or through the pleader **on 23.04.2025 before SCCH-13 at 11.00 a.m.**, to defend the above case, failing which the matter will be determined as Ex-parte.
Given under my hand & seal of the court on this 20.03.2025.
By Order of the Court, Assistant Registrar, Court of Small Causes, Bengaluru.
Advocate for Petitioner :
DEVARAJAIAH .K.G., Advocate
No. 6, 2nd Floor, HMS Complex,
Cubbonpet Main Road,
Bengaluru-560002.

ఒక్క ప్రత్యేక ప్రాజెక్టునైనా తెచ్చారా?

- బిజెపి సభ్యులను ప్రశ్నించిన విజయరమణారావు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రం నుంచి ఎనిమిది మంది ఎంపిలు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఉండి కూడా రాష్ట్రానికి ఒక్కటైనా ప్రత్యేక ప్రాజెక్టు తెచ్చారా? అంటూ పెద్దపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే విజయరమణారావు బిజెపి సభ్యులను ప్రశ్నించారు. రాష్ట్రానికి హక్కుగా రావాల్సినవి వస్తున్నాయి తప్ప ప్రత్యేకంగా ఏమీ ఇవ్వలేదని విమర్శించారు. ఎన్నికలకు ముందు సెంటిమెంట్ రెచ్చగొట్టి గెలిచారని ఎద్దేవా చేశారు. ఎల్లకాలం సెంటిమెంట్ పని చేయదనీ, ప్రజలతో మమేకమైతేనే మనుగడ ఉంటుందని చెప్పారు. శుక్రవారం బడ్జెట్‌పై చర్చలో ఆయన మాట్లాడారు. కెసిఆర్ కూడా ప్రాంతీయ సెంటిమెంట్‌ను వాడుకుని అనేక సార్లు గెలిచారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి నుంచి కెసిఆర్‌ను చిత్తు చిత్తుగా ఓడించారని తెలిపారు. ప్రాంతీయవాదం, మతతత్వం ఎంతో కాలం నిలబడదని చెప్పారు. బిఆర్ఎస్ హయాంలో కాళేశ్వరం కట్టింది నిజమే...అది కూలింది కూడా వాస్తవమేనన్నారు. రూ. 60వేల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని అప్పగిస్తే...ఏడున్నర లక్షల కోట్లు అప్పులు అప్పగించి కెసిఆర్ దిగిపోయారని తెలిపారు. ఆ అప్పులను తీర్చేందుకు కొత్త అప్పులు చేయాల్సి వస్తోందని చెప్పారు. ఉప ఎన్నికల్లో గెలిచేందుకు బిఆర్ఎస్ కొత్త కొత్త పథకాలను, ప్రాజెక్టులను ప్రకటించిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ అభివృద్ధి కాకుండా ఉండటమే బిఆర్ఎస్ అజెండా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో బిజెపిఎల్పీ నేత ఏలేటి మహేశ్వరరెడ్డి స్పందిస్తూ...కేంద్రం ఏమీ ఇవ్వలేదంటూ విమర్శలు చేయడం సరైందికాదన్నారు. రాష్ట్రానికి కేంద్రం రూ.10 లక్షల కోట్లు ఇచ్చిందని గుర్తు చేశారు. కాళేశ్వరంలో ఒక పిల్లర్ మాత్రమే కుంగిందంటూ మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలను మంత్రి పొన్నం ప్రభాకర్ తిప్పికొట్టారు. భవనంలో ఒక పిల్లర్ కూలిపోతే ఆ భవనం నిలబడబోదని చెప్పారు. మైనార్టీలకు రుణాలు ఇస్తామంటూ బిఆర్ఎస్ చీటింగ్ చేసిందని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు విమర్శించారు.

OFFICE OF THE RECOVERY OFFICER-I
DEBTS RECOVERY TRIBUNAL
(DEPARTMENT OF FINANCIAL SERVICES, MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA)
31-31-21, Narayana Bhavanam, Sai Baba Street, Daba Gardens, Visakhapatnam-530020

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)
RC/483/2018 **19-03-2025**
Union Bank of India (e-Andhra Bank), Tanuku Branch, West Godavari District
Versus
Sri Kanumuri Prabhakara Raju & Others
To,
(CD-1) **Sri Kanumuri Prabhakara Raju, S/o. Narayanaraju,** H.No. 2-45, Savaram Village, Undrajavaram Mandal, West Godavari District-534211
(CD-2) **Sri Kotha Krishna Prasad, S/o. Sri Subbarao,** D.No.5-20, Savaram Vilage, Undrajavaram Mandal, West Godavari District-534211.
(CD-3) **Sri Mori Krishna Murthy, S/o. Gangaiah,** H.No.1-1-316, Station Road, Tadepalligudem, West Godavari District-534211
1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL, VISHAKHAPATNAM in **OA/799/2015** an amount of **Rs.73,45,450/- (Rupees Seventy Three Lakhs Forty Five Thousand Four Hundred Fifty Only)** along with pendentallite and future interest @ 11.50 % p.a. Compounded with quarterly rests from the date of application i.e. **12-11-2015** till realization / date of payment and the costs become due against you (Jointly and severally/Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of your assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **24-04-2025 at 10:30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay : -
   (a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
   (b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.
6. Attention is invited to Rule 16 of the Second Schedule to the Income Tax Act, 1961 which is reproduced below.
   16 (1) Where a notice has been served on a defaulter under Rule 2, the defaulter or his representative in interest shall not be competent to mortgage, charge, lease or otherwise deal with any property belonging to him except with the permission of the Recovery Officer, nor shall any Civil Court issue any process against such property in execution of a decree for the payment of money.
   16(2) Where an attachment has been made under this Schedule, any private transfer or delivery of the property attached or of any interest therein and any payment to the defaulter of any debt, dividend or other moneys contrary to such attachment shall be void as against all claims enforceable under the attachment.

(Given under my hand and the seal of the Tribunal, Visakhapatnam on this day 19th March 2025)
(Avasarala Anil) Recovery Officer
DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM

ఐపిఎల్ మ్యాచ్‌లకు పటిష్ట భద్రత

- ప్రతి ఒక్కరి కదలికలపై నిఘా
- అర్ధరాత్రి వరకు మెట్రో, బస్సులు
- ప్రజారవాణాను ఉపయోగించుకోవాలి
- రాచకొండ సిపి జి సుధీర్‌బాబు



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న రాచకొండ సిపి జి సుధీర్‌బాబు, తదితరులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

హైదరాబాద్ ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరిగే టాటా ఐపిఎల్-18షెడ్యూల్‌లో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా భద్రత కట్టుదిట్టం చేశారు. ఉప్పల్ స్టేడియం వేదికగా తొమ్మిది మ్యాచ్‌లు (ఈ నెల 23 నుంచి వచ్చే నెల 21 వరకు) జరగనున్నాయి. ఈ నేపథ్యంలో భద్రతాపరంగా అనేక చర్యలు చేపట్టినట్టు రాచకొండ సిపి సుధీర్‌బాబు తెలిపారు. శుక్రవారం ఉప్పల్ స్టేడియంలో విలేకరుల సమావేశంలో డిసిపి పద్మజ, హెచ్‌సిఎ అధ్యక్షులు జగన్మోహన్‌రావుతో కలిసి సిపి వివరాలు వెల్లడించారు. ఆదివారం ఉదయం మ్యాచ్ మొదలవుతుందని, మిగిలిన మ్యాచ్‌లు రాత్రి సమయంలో జరుగుతాయని చెప్పారు. మ్యాచ్ ప్రారంభానికి మూడు గంటల ముందు నుంచే ప్రేక్షకులను స్టేడియంలోకి అనుమతిస్తామని తెలిపారు. 2,700 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం 300 మంది పోలీసులతోపాటు, లా అండ్ ఆర్డర్‌లో 1,218 మంది పోలీసులు బందోబస్తులో ఉంటారన్నారు. ఐపిఎల్ బందోబస్తు కోసం 12 బెటాలియన్లు, రెండు ఆక్టోపస్ బృందాలు, 10 మౌంటెడ్ పోలీస్ బృందాలు, 450 సిసి కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. స్టేడియంలోనే ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, కంట్రోల్ రూమ్‌ను ఏసిపి స్థాయి అధికారి పర్యవేక్షించనున్నట్టు వివరించారు. స్టేడియం ఎంట్రెన్స్ వద్ద స్నిఫర్ డాగ్స్‌తో పాటు బాంబ్ స్క్వాడ్ తనిఖీలు చేస్తున్నారు.

మహిళల భద్రత కోసం మఫ్టీలో షీ టీమ్స్ పని చేస్తాయన్నారు. ఐదు చోట్ల స్టేడియం పరిసరాల్లో పార్కింగ్ సౌకర్యం కల్పించామన్నారు. మెడికల్ టీమ్స్‌తోపాటు అంబులెన్స్, అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉంచామని తెలిపారు. పాసులు కలిగిన వారు పోలీసుల సూచనల మేరకు పార్కింగ్ ప్రాంతాల్లో వాహనాలను పార్క్ చేయాలన్నారు. పార్కింగ్ రుసుం వసూళ్లు చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఐపిఎల్ టికెట్లు ఆన్‌లైన్‌లోనే విక్రయించారని, ఎవరూ బయట వ్యక్తుల నుంచి కొనుగోలు చేయొద్దని సూచించారు. బ్లాక్‌లో టికెట్ విక్రయించే వారిపై ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. టికెట్లు కలర్ జిరాక్స్ తీసుకొస్తే చర్యలు తప్పవన్నారు. కార్లు, వాహనాలపై వచ్చే వారికి ఫ్రీపార్కింగ్ అందుబాటులో ఉంటుందన్నారు. ఎవరైనా బ్లాక్‌లో టికెట్లు, పార్కింగ్ ఫీజ్ వసూలు చేసినట్టు తెలిస్తే వెంటనే డయల్ 100 లేదా రాచకొండ వాట్సాప్‌లో సమాచారం ఇవ్వాలని సిపి చెప్పారు. ఈ సమావేశంలో డిసిపిలు, అదనపు డిసిపిలు, ఎసిపిలు, సిఐలు పాల్గొన్నారు.

ల్యాప్‌టాప్‌లు, కెమెరాలు, అగ్గిపెట్టెలకు అనుమతి లేదు

మొబైల్ ఫోన్లు, బ్లూటూత్‌కు మినహా ఎలక్ట్రానిక్ వస్తువులను స్టేడియం లోపలకు అనుమతించబోమని సిపి చెప్పారు. మహిళలకు పెద్ద సైజు గల పర్సులకు అనుమతి లేదన్నారు. ల్యాప్‌టాప్‌లు, కెమెరాలు, అగ్గిపెట్టెలు, బ్యాగ్‌లు, పెన్నులు, సెంట్ బాటిళ్లు, శిరస్త్రాణాలు, మంచినీళ్ల సీసాలు స్టేడియం లోపలకు అనుమతించేదేలేదని చెప్పారు. ఐపిఎల్ మ్యాచ్‌లో ప్రేక్షకులు, అభిమానులు అధిక శాతం సొంత వాహనాలపై వస్తున్నారని తెలిపారు. దీంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని, మెట్రో, ఆర్‌టిసి బస్సులు అర్ధరాత్రి వరకు అందుబాటులో ఉంటాయని అన్నారు. ప్రజా రవాణాను ఉపయోగించుకోవాలని కోరారు.



102వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న పలువురు ప్రముఖులు

ప్రాచీన నృత్య కళ ప్రాచుర్యానికి నటరాజ రామకృష్ణ కృషి

- మంత్రి జూపల్లి కృష్ణారావు

ప్రజాశక్తి - కల్చరల్

పేరిణి నృత్య వికాసం కోసం జీవితం అంకితం చేసిన మహోన్నత వ్యక్తిత్వం పద్మశ్రీ నటరాజ రామకృష్ణ అని తెలంగాణ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో నాట్య గురు పద్మశ్రీ డా. నటరాజ రామకృష్ణ 102వ జయంతి ఉత్సవాలు శుక్రవారం రవీంద్రభారతిలో ఘనంగా జరిగాయి. ముగింపు ఉత్సవంలో మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొని కళాకారులను, వక్త సమర్పకులను, పరిశోధకులను సత్కరించారు. తారామతి బారాదరి రూపకర్త పర్యాటక శాఖ మెంటార్ డా.దెన్నాది అంజనేయరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన తెలంగాణ సాంస్కృతిక శాఖ సంచాలకులు డా. మామిడి హరికృష్ణ, [illegible] వహించిన తెలంగాణ సంగీత నాటక అకాడమీ చైర్ పర్సన్ ఆచార్య డా. అలేఖ్య పుంజాల మాట్లాడుతూ కాలగర్భంలో కనుమరుగైన కాకతీయుల కాలం నాటి కళను ఆనాటి శిల్పాలను పరిశీలించి, అపురూప కళారూపం పేరిణి నాట్యాన్ని పునఃసృష్టించిన మహా నాట్య గురు నటరాజ రామకృష్ణ అని నివాళులు అర్పించారు. అనంతరం నటరాజ రామకృష్ణ పై రూపొందించిన లఘు చిత్రాన్ని ప్రదర్శించారు.

నటరాజ రామకృష్ణ నృత్య రీతులు పై సదస్సు

కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత డా. కళాకృష్ణ శిష్యులు కుంభ హారతి నృత్యం ఆంధ్ర నాట్యం ప్రదర్శించారు. అనంతరం డా. జొన్నలగడ్డ అనురాధ "పునరుజ్జీవనం - పునర వికాసం తెలుగు నాట నృత్య రీతులు - నటరాజ రామకృష్ణ చేసిన కృషి" అంశం పై కీలకోపన్యాసం చేశారు. శబ్దం నుంచి రసోత్పత్తి ఎలా పొందాలో నటరాజ రామకృష్ణ అద్భుతంగా పరిశోధనలు చేశారని, సంస్కృతం, సంగీతం నేర్చుకుంటేనే నాట్యంలో రాణి స్తారని తనకు అమూల్య సలహాలు అందించారంటూ తన అనుబంధాన్ని పంచుకున్నారు.

పొలంలోనే గుండెపోటుతో రైతు మృతి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వరి పొలంలోనే గుండెపోటుతో రైతు మృతి చెందారు. ఈ ఘటన శుక్రవారం సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలం దోసపహాడ్ గ్రామంలో జరిగింది. రైతులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. దోసపహాడ్ గ్రామానికి చెందిన రైతు కొండేటి వెంకటరెడ్డి (58) తన వ్యవసాయ పొలంలో పురుగుల మందు కొట్టడానికి ఉదయం 10 గంటలకు వెళ్లారు. పొలంలో వరి చేనుకు మందు కొడుతుండగా ఆకస్మాత్తుగా గుండెపోటు రావడంతో కుప్పకూలిపోయారు. గమనించిన పక్కపొలం రైతులు వెళ్లేసరికి అప్పటికే ఆయన మృతి చెందారు. వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వెంకట్‌రెడ్డికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

పుస్తక పఠనంతో విషయ పరిజ్ఞానం

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి, డిఎస్‌పి రాజశేఖర్ రాజు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పుస్తక పఠనంతోనే విషయ పరిజ్ఞానం అందుతుందని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, డిఎస్‌పి రాజశేఖర్‌రాజు అన్నారు. 'నవతెలంగాణ' పబ్లికేషన్ ఆధ్వర్యంలో గురువారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని ఎన్‌ఎస్‌పి క్యాంపులో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పుస్తకం చదవడం అలవాటు చేసుకోవడం వల్ల విషయ పరిజ్ఞానంతోపాటు విజ్ఞానం అందుతుందని చెప్పారు. గతంలో మేధావులు ఎల్లప్పుడూ పుస్తకాలు చదివేవారని, వాటి ద్వారా నేర్చుకున్న విషయాన్ని ప్రజలకు వివరించి చైతన్యపరిచే వారని చెప్పారు. ఇప్పుడు సోషల్ మీడియా వచ్చాక పుస్తక పఠనం తగ్గిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. గూగుల్ యాప్ ద్వారా అన్ని విషయాలనూ క్షుణ్ణంగా తెలుసుకుంటున్నారని, కానీ, దాని ద్వారా పూర్తి సమాచారం తెలుసుకోలేకపోతున్నారని అన్నారు. పుస్తకాల్లోనే పూర్తి సమాచారం ఉంటుందని తెలిపారు. చిన్నారుల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు ఉపయోగపడే పుస్తకాలు 'నవతెలంగాణ'లో దొరుకుతాయన్నారు. యువకులకు, నిరుద్యోగులకు ఈ పుస్తకాలు ఎంతో ఉపయోగపడతాయని, ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, డా.మల్లు గౌతమ్‌రెడ్డి, భవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, పరుశురాములు, ఎండి అంజాద్, లక్ష్మీనారాయణ, డా.జె రాజు, కిరణ్మయి, మాధవరెడ్డి, నవతెలంగాణ డివిజన్ రిపోర్టర్ ఎండి ఆయూబ్, ఎడివిటి డివిజన్ ఇన్‌చార్జి చాడ శ్రీనివాస్‌రెడ్డి, రిపోర్టర్ వాడపల్లి రమేష్, శ్యామ్ సుందర్‌రెడ్డి, బుక్‌హౌస్ ఇన్‌చార్జి రఘువరుణ్ పాల్గొన్నారు.



పుస్తక ప్రదర్శనను సందర్శిస్తున్న ఎమ్మెల్యే జూలకంటి, డిఎస్‌పి రాజశేఖర్ రాజు

ఉద్యోగులతో చర్చించకుండా సంస్కరణలా?

- ఆధార్ ఆధారిత అటెండెన్స్ సిస్టంను అంగీకరించం : టియుఎంహెచ్‌ఇయు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వైద్యారోగ్యశాఖలో పనిచేస్తున్న ఉద్యోగులతో చర్చించకుండ ఆధార్ ఆధారిత అటెండెన్స్ సిస్టంను అమలు చేయాలని పబ్లిక్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ గారు రాష్ట్రంలోని 33 జిల్లాల డిఎంహెచ్‌ఓలకు ఆదేశాలు జారీ చేయడాన్ని తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ (టియుఎంహెచ్‌ఇయు) తీవ్రంగా అపేక్షిపించింది. ఈ మేరకు శుక్రవారం యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి ఫసియుద్దీన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె యాద నాయక్ ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే జోక్యం చేసుకుని వైద్యారోగ్యశాఖలోని అన్ని యూనియన్లు, అసోసియేషన్లతో చర్చించి ముందుకెళ్లాలని వారు డిమాండ్ చేశారు. అన్ని క్యాడర్ల సిబ్బంది నిబద్ధతతో పని చేస్తున్నారనీ, ఇప్పటికే కొన్ని చోట్ల బయోమెట్రిక్ హాజరు ఉన్నప్పటికీ ఉదయం, సాయంత్రం ఆధార్ ఆధారిత అటెండెన్స్ వ్యవస్థను తీసుకురావడం వెనకాల ఉన్న ఉద్దేశం ఏమిటని ప్రశ్నిచారు. వెంటనే సంబంధిత సర్క్యులర్‌ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల వైద్యారోగ్య రంగంలోని అన్ని యూనియన్లు, అసోసియేషన్లను కలుపుకుని భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు.

డి-1, డి-2 ప్రదేశాల్లో కొనసాగుతున్న సహాయక చర్యలు

- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో



టన్నెల్ వద్ద చర్యలు తీసుకుంటున్న సహాయక బృందాలు

ఎస్‌ఎల్‌బిసి టన్నెల్‌లోని డీ-1, డీ-2 ప్రదేశాల్లో సహాయక చర్యలు వేగంగా సాగుతున్నాయని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. శుక్రవారం సహాయక బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. టన్నెల్‌లో చిక్కుకున్న వారిని గుర్తించేందుకు కొనసాగుతున్న సహాయక చర్యల పురోగతిపై, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. టన్నెల్ బోరింగ్ మెషీన్ భాగాలను కత్తిరించడం, అవి తొలగించడం, నీటిని బయటకు పంపించే విధానంపై కేంద్రీకృతమై ఉన్నట్టు తెలిపారు. టిబిఎంలోని కీలక భాగాలను ప్రత్యేకంగా కత్తిరించి, వాటిని తొలగించేందుకు ఆధునాతన యంత్రాలు ఉపయోగిస్తున్నామన్నారు. టన్నెల్‌లో నీటిని, బురదను వాటర్ జెట్ ద్వారా తొలగించే ప్రక్రియ, ఎస్కవేటర్ల ద్వారా మట్టిని కన్వేయర్ బెల్ట్‌పై తరలించే ప్రక్రియపై చర్చించారు. సహాయక బృందాలకు అవసరమైన ఆక్సిజన్ సిలిండర్లను నిరంతరాయంగా సరఫరా చేస్తున్నట్టు చెప్పారు. అల్ట్రా థర్మల్ కట్టర్లతో టన్నెల్ బోరింగ్ మెషీన్ భాగాలను తొలగిస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో ఆర్మీ అధికారులు కల్నల్ పరీక్షిత్ మెహర, వికాస్ సింగ్, ఎన్‌డిఆర్‌ఎఫ్, అధికారులు డాక్టర్ హరీష్, సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, ఎస్‌డిఆర్‌ఎఫ్, హైడ్రా, దక్షిణ మధ్య రైల్వే అధికారులు, ర్యాట్ హోల్ మైనర్స్, అన్వి రోబోటిక్స్, కేరళ రెస్క్యూ బృందం, జెపి కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య రానివ్వం

- తప్పుడు ప్రచారం మానుకోవాలి
- బిఆర్‌ఎస్‌కు మంత్రి సీతక్క హితవు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో ప్రస్తుతం తాగునీటికి ఎక్కడా సమస్య లేదనీ, కొందరు పనిగట్టుకుని ప్రచారం చేస్తున్నారని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్‌ఎస్ అధికారం పోగానే తాగునీరు రావడం లేదనే దుష్ప్రచారం చేస్తున్నదని విమర్శించారు. తెలంగాణలో ఉష్ణోగ్రత్తలు పెరుగుతున్న నేపథ్యంలో రిజర్వాయర్లల్లో తీసుకోవాల్సిన చర్యలపై శుక్రవారం హైదరాబాద్‌లోని మిషన్ భగీరథ శాఖ రాష్ట్ర కార్యాలయం నుంచి వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. మిషన్ భగీరథలో అప్పటి అధికారులు, సిబ్బందే పనిచేస్తున్నారని గుర్తు చేశారు. రిజర్వాయర్లల్లో తాగునీటికి తగినంత నీటి నిల్వలు ఉన్నాయని చప్పారు. గతంలో తాగునీరు అందని గ్రామాలకు కూడా ఈసారీ సరఫరా చేస్తున్నామని చెప్పారు. ఆదిలాబాద్ వంటి జిల్లాలతోపాటు ఏజెన్సీ గ్రామాల్లో బోర్లు వేసి తాగునీటిని అందిస్తున్నట్టు చెప్పారు. తాగునీటి సమస్యలు, నీటి కటకట అంటూ ఈమధ్య వార్త పత్రికల్లో వచ్చిన కథనాల పట్ల మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యకం చేశారు. అధికారుల నుంచి వివరణ తీసుకున్నారు. మిషన్ భగీరథ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఏదైనా సాంకేతిక కారణాలతో అవాంతరాలు ఏర్పడితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్టు ప్రకటించారు. తాగునీటి అవసరాలకు ప్రతి జిల్లా కలెక్టర్ వద్ద రూ. రెండు కోట్లు అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు. మిషన్ భగీరథ రాష్ట్ర కార్యాలయంలో 24 గంటలపాటు పనిచేసే కాల్‌సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. వేసవి ముగిసే వరకు నిరంతరాయంగా సమీక్షలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో మిషన్ భగీరథ ఇంజినీర్ ఇన్ చీఫ్ కృపాకర్‌రెడ్డి, సిఇ చెన్నారెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

నేటితో ముగియనున్న టిఎన్‌ఎ నామినేషన్లు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ప్రభుత్వ గుర్తింపు పొందిన తెలంగాణ (ప్రభుత్వ) నర్సెస్ అసోసియేషన్ (టిఎన్‌ఎ) రాష్ట్ర కమిటీ ఎన్నికలకు శనివారం (మార్చి 22)తో నామినేషన్ల సమర్పణ గడువు ముగియనున్నది. ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల అధికారి విస్డమ్ చౌదరి విడుదల చేశారు. మార్చి 24న నామినేషన్ల స్క్రూటినీ చేపడతారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు మార్చి 25తో ముగుస్తుంది. మార్చి 27న పోలింగ్ నిర్వహించి అదే రోజు ఎన్నికల ప్రక్రియను ముగించనున్నారు.

ప్రేక్షకులను ఆకట్టుకున్న అష్టావధానం

ప్రజాశక్తి - హైదరాబాద్



అవధానం చేస్తున్న డాక్టర్ మహేశ్వరి, ప్రశ్నలడిగే కవి పండితులు

మండపాక మహేశ్వరి అష్టావధానం ఆకట్టుకుంది. గురువారం రాత్రి హైదరాబాదులో డాక్టర్ ఎఎస్.రావునగర్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రాంగణంలో శ్రీ కళామంజరి ఆధ్వర్యంలో నిర్వహించారు. రసజ్ఞులైన శ్రోతలు, సాహితీవేత్తల సమక్షంలో అవధానం నాలుగు గంటలపాటు సాగింది. ముఖ్య అతిథిగా డాక్టర్ మరుమాముల దత్తాత్రేయ శర్మ హాజరయ్యారు. పండిత ప్రకాండులైన ప్రాశ్నికులు సంధించిన ప్రశ్నలకు అవధాని చక్కటి సమాధానాలు చెప్పి మెప్పించారని సమన్వయకర్త లక్ష్మీ మానస తెలిపారు. సంచాలకులుగా సాహిత్య రత్న బంకుపల్లె రమేశ శర్మ పాల్గొన్నారు. నిషిద్ధాక్షరి- చిటితోటి విజయ కుమార్, సమస్య-ఆకెళ్ళ ఉదయ చంద్రిక, దత్తపది-పంతుల విట్టుబాబు, వర్ణన- కెఎల్.కామేశ్వరరావు, వ్యస్తాక్షరి-మంకాల లక్ష్మీమానస, ఘంటావధానం -స్వాతి ప్రసాదం, వారగణితం-ఆలూరి కల్యాణి, అప్రస్తుత ప్రసంగం మావుడూరి సూర్యనారాయణ మూర్తి పృచ్ఛకులుగా పాల్గొన్నారు. మరుమాముల దత్రాత్రేయ శర్మ మాట్లాడుతూ.. అవధాని మండపాక మహేశ్వరి అత్యద్భుత అవధానం చూశామని అభినందించారు. అవధానిని, పృక్షకులను, అతిథులను శ్రీ కళామంజరి ఆధ్వర్యంలో సన్మానించారు.

'భావ కవిత్వ యుగకర్త రాయప్రోలు సుబ్బారావు'

ప్రజాశక్తి కల్చరల్



అభ్యుదయ కవిత్వ యుగకర్త గురజాడ అప్పారావు అని భావ కవిత్వ యుగ కర్త రాయప్రోలు సుబ్బారావు అని వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు అన్నారు. శ్రీ త్యాగరాయ గానసభలోని కళా సుబ్బారావు కళా వేదికపై గాన సభ నిర్వహిస్తున్న ఎందరో మహానుభావులు కార్యక్రమ పరంపరలో భాగంగా ఆధునిక కవిత్వ మార్గ దర్శి రాయప్రోలు సుబ్బారావు యాదిలో పేరిట సంస్మరణ సమావేశం జరిగింది. కీలక ప్రసంగం చేసిన వంశీ రామరాజు తమ కుటుంబానికి రాయప్రోలు సుబ్బారావుతో అనుబంధం ఉందని ప్రతి ఏటా అయన జయంతి నిర్వహిస్తున్నమని తెలిపారు. రాయప్రోలు జయంతిని గానసభ నిర్వహించడం హర్షనీయమన్నారు. రాయప్రోలు సుబ్బారావు భావ కవిత్వంలో పలు ప్రయోగాలు చేశారు అన్నారు. అయన రాసిన 'ఏ దేశ మేగినా ఎందు కాలిడినా పొగడరా' నాడు అందరిలో దేశ యాత్రికులకు ప్రేరణ కల్పించింది అని వివరించారు. యువకళా వాహిని అధ్యక్షుడు లంక లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ నిజాం నవాబు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తెలుగు శాఖను ఏర్పరచి రాయప్రోలును ఆహ్వానించి తొలి శాఖాధిపతిగా నియుక్తుల చేశారు అని గుర్తు చేసుకున్నారు. సాహితీ కిరణం పత్రిక సంపాదకుడు పొత్తూరి సుబ్బారావు మాట్లాడుతూ రాయప్రోలు ప్లేటోనిక్ లవ్ సిద్ధాంతం అంటే అమలిన శృంగారం తన పద్య రచనలలో ప్రతి పాదించేరు అని ఆయన రచించిన తృణ కంకణం కావ్యం అత్యుత్తమ ఖండ కావ్యం గా తెలుగు సాహిత్యం లో నిలిచి ఉంటుంది అన్నారు గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన సభలో గాయని సుందరవల్లి శ్రీదేవి పాల్గొన్నారు

అప్పులు ఘనం... అభివృద్ధి శూన్యం...

- బడ్జెట్‌పై మండలిలో బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీల నిరసన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీలు శాసనమండలి ఆవరణలో శుక్రవారం నిరసన తెలిపారు. అప్పులు ఘనం అభివృద్ధి శూన్యం అంటూ ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. అప్పులు ఆకాశంలో, అభివృద్ధి పాతాళంలో అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. రూ లక్షా 58 వేల కోట్ల అప్పు చేసి ఎంత మంది మహిళలకు రూ.2500, ఎంతమంది వృద్ధులకు రూ.నాలుగు వేల పెన్షన్, ఎంత మంది ఆడపిల్లలకు స్కూటీలు, తులం బంగారం ఇచ్చారని ప్రశ్నించారు. 15 నెలల్లో రూ.1.58 లక్షల కోట్లు అప్పుచేసినా అభివృద్ధి సున్నా అని విమర్శించారు. అనంతరం మండలిలో ప్రతిపక్షనేత మధుసూదనాచారి మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ శాసనమండలిలో ప్రశ్నోత్తరాలు రద్దు చేయడాన్ని ఖండించారు. సభలో ప్రజల సమస్యలు చర్చించడం లేదనీ, కేవలం బిల్లులు ప్రవేశపెట్టడం పాస్ చేయించుకోవడమే జరుగుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అప్పులు, ఖర్చులపై శ్వేతపత్రం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

డీలిమిటేషన్ విషయం కొలిక్కి రాలేదు

- ఎమ్మెల్యే పాయల్ శంకర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

డీలిమిటేషన్ విషయం ఇంకా కొలిక్కి రాలేదని బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. తమిళనాడు సిఎం స్టాలిన్ నేతృత్వంలో ఆదివారం చెన్నైలో జరగనున్న అఖిలపక్ష సమావేశానికి కాంగ్రెస్, బిఆర్‌ఎస్ పార్టీలు వెళు న్నాయని, ఈ రెండు పార్టీలు ఒక్కటేనని విమర్శించారు. శుక్రవారం ఆయన అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వైఖరిపై తమకు అనుమానాలు ఉన్నాయని, బిసి జనాభాను కుల గణనలో తగ్గించి చూపించారని అన్నారు. 56శాతం ఉన్న బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం ఆహ్వానిస్తున్నామని, దానిలో ముస్లిం మైనార్టీలకు 10 శాతం మతపరమైన రిజర్వేషన్లను వ్యతిరేకిస్తు న్నామన్నారు. మైనార్టీలకు మతపరమైన రిజర్వే షన్లు కల్పించబోమని ప్రభుత్వం ప్రతిపాదించాలని, అందుకు ప్రభుత్వానికి సమయం ఇస్తున్నామని, ఆ లోపు నిర్ణయం తీసుకోకపోతే సోమవారం అసెంబ్లీలో లేవనెత్తుతామని అన్నారు.

నిమ్స్‌లో ఎన్‌ఎటి పరీక్షా విధానం

- డైరెక్టర్ డాక్టర్ బీరప్ప

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నిమ్స్ ఆస్పత్రిలో ఆధునిక పరీక్షా విధానం న్యూక్లియిక్ యాసిడ్స్ అంప్లిఫికేషన్ టెక్నాలజీ (ఎన్‌ఏటీ)ని ఏర్పాటు చేయనున్నట్టు నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ నగరి బీరప్ప తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని నిజామ్ వైద్య విజ్ఞాన సంస్థలో నిమ్స్ బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో ఎన్‌ఏటీ ద్వారా మెరుగైన స్క్రీనింగ్, సురక్షిత రక్తాన్ని అందించడం అనే అంశంపై ఆస్పత్రి బ్లడ్ సెంటర్ విభాగాధిపతి డాక్టర్ సుధీర్ కుమార్ అధ్యక్షతన సదస్సును నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని డాక్టర్ నగరి బీరప్ప ప్రారంభించారు. సదస్సులో నాణ్యమైన రక్తాన్ని రోగులకు అందించే ప్రయత్నంలో ఆధునిక పరీక్షా విధానం ఎన్‌ఏటీ గురించి అవగాహన శిక్షణనిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీ భాస్కర్, ప్రొఫెసర్ శాంతి తదితరులు పాల్గొన్నారు.

నిమ్స్‌లో అత్యాధునిక స్పైనల్ ఎండోస్కోపిక్ సర్జరీ సిస్టమ్

హైదరాబాద్‌లోని నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్)లో అత్యాధునిక స్పైనల్ ఎండోస్కోపిక్ సర్జరీ సిస్టమ్ అందుబాటులోకి వచ్చింది. బిహెచ్‌ఇఎల్-జిఈ గ్యాస్ టర్బైన్ సర్వీసెస్ ప్రయివేట్ లిమిటెడ్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్‌ఆర్)లో భాగంగా రోటరీ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ సన్‌రైజ్ , రోటరీ సన్‌రైజ్ సర్వీస్ ట్రస్ట్ సహకారంతో నిమ్స్‌లో దీనిని ప్రారంభించారు. రోటరీ క్లబ్ గవర్నర్ 2024-25 కె శరత్ చౌదరి, రోటరీ ఇంటర్నేషనల్ డేనియల్ సి హిమెల్సపాచ్, నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఎన్ బీరప్ప, బిజిజిటిఎస్ జెఎండి బల్లా రాజశ్రీ తదితరులు ప్రారంభోత్స వానికి హాజరయ్యారు. ఈ అత్యాధునిక సాంకేతికత సామర్థ్యం ఏడాదికి 3,500 వెన్నుముక శస్త్రచికిత్సలను నిర్వహించగలుగుతుంది.

ఈ శస్త్ర చికిత్సకు ప్రయివేటు ఆస్పత్రుల్లో రూ.5 లక్షల కంటే ఎక్కువగా ఖర్చవుతున్నది. నిమ్స్‌లో ఈ సేవలు అందుబాటులోకి రావడంతో ఆరోగ్యశ్రీ, సిఎంఆర్‌ఎఫ్ పథకాల కింద ఉచితంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భగా నిమ్స్ న్యూరో సర్జరీ విభాగాధిపతిత డాక్టర్ వంశీ యెర్రంనేని మాట్లాడుతూ, వెన్నుముక శస్త్రచికిత్సల్లో ఈ పరికరం గేమ్ ఛేంజర్ అని అభివర్ణించారు. పరికరాన్ని సమకూర్చేందుకు విరాళాల సేకరణకు రొటేరియన్ శ్రీనివాస్ గుమిడెల్లి, సిఎస్‌ఆర్ కమిటీ డైరెక్టర్, రొటేరియన్ అనిల్ గోయల్, రొటేరియన్ సమీర్ గుప్తా అవిశ్రాంత ప్రయత్నాలు చేశారని పలువురు ప్రశంసించారు.

పీడియాట్రిక్ న్యూరాలజీ, ఎపిలెప్సీ మానిటరింగ్ యూనిట్ ప్రారంభం

నిమ్స్ ఆస్పత్రిలో ప్రత్యేకంగా అధునాతన పీడియాట్రిక్ న్యూరాలజీ, ఎపిలెప్సీ మానిటరింగ్ యూనిట్ అందుబాటు లోకి వచ్చింది. యూనిట్ మౌలిక సదుపాయాల ఏర్పాటు కోసం రోటరీ క్లబ్, మొయినాబాద్, ప్రీమియర్ ఎనర్జీస్ లిమిటెడ్ విరాళంగా ఇచ్చాయి. స్టీరియో ఇఇజి యంత్రంతో పాటు అధునాతన పర్యవేక్షణ పరికరాలు, ఇతర వైద్య పరికరాలనూ విరాళంగా అందజేశారు. యూనిట్ ను 4,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో నెలకొల్పారు. ఈ యూనిట్ ను ఐసియు, హెచ్‌డియు, అడ్వాన్స్‌డ్ ఎపిలెప్సీ మానిటరింగ్ యూనిట్, పాలీసోమ్నోగ్రఫీ, చైల్డ్ డెవలప్ మెంట్ క్లినిక్‌గా విభజించారు. ఈ యూనిట్ రాకతో మూర్ఛ, ఇతర సాధారణ పీడియాట్రిక్ న్యూరోలాజికల్ రుగ్మతలతో బాధపడుతున్న పిల్లలకు సేవలు లభించనున్నాయి. ప్రయివేటు ఆస్పత్రిలో రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు ఖర్చయ్యే మూర్ఛ శస్త్రచికిత్స, వక్రీభవన మూర్ఛ రోగులకు ప్రత్యేక సంరక్షణ, చికిత్స అందించబడు తుంది. ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి ప్రభుత్వ పథకాల కింద ఇక్కడ తక్కువ ఖర్చుతో ప్రత్యేక సంరక్షణను అందించను న్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ ఇంటర్నేషనల్ రొటేరియన్ డేనియల్ హిమెల్స్‌పాచ్ తదితరులు పాల్గొన్నారు.

భార్యను హత్య చేసిన భర్త

- డబ్బులు ఇవ్వలేదని గొడ్డలితో నరికిన వైనం
- షాద్‌నగర్ పరిధిలో ఘటన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

డబ్బులు ఇవ్వలేదనే నెపంతో భర్త తన భార్యను గొడ్డలితో నరికి చంపిన ఘటన రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం ఫరూక్‌నగర్ మండలం అయ్యవారిపల్లి గ్రామంలో శుక్రవారం జరిగింది. షాద్‌నగర్ పట్టణ సిఐ విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన జమున (38) కూలి పనులు చేసుకుంటూ.. బాధ్యతలు విస్మరించిన భర్తను పోషించుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇద్దరు కుమార్తెలను పెంచి వివాహం కూడా చేశారు. వారి వివాహమైన కొన్నాళ్లకే భర్త పరశురాములు కుటుంబ బాధ్యతలను విస్మరించి తాగుడుకు బానిసై తరచూ భార్య జమునతో గొడవ పడేవాడు. ఈ నేపథ్యంలో పరశురాములు గురువారం రాత్రి మద్యం కొనేందుకు డబ్బులు కావాలంటూ భార్యను అడిగాడు. దాంతో ఇద్దరి మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. తాను ఇవ్వలేనని తేల్చి చెప్పడంతో కోపోద్రిక్తుడైన పరశురాములు ఇంట్లో ఉన్న గొడ్డలితో జమున మెడపై కొట్టాడు. తీవ్ర గాయంతో రక్తస్రావంతో జమున కొట్టుమిట్టాడుతున్న పరిస్థితుల్లో అరుపులు విన్న స్థానికులు ఘటనాస్థలానికి చేరుకోవడంతో పరశురాములు అక్కడి నుంచి పరారయ్యాడు. లోపలికి వెళ్లి చూడగా.. జమున రక్తపు మడుగులో మృతి చెంది ఉన్నారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. వారు ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడిని త్వరలోనే పట్టుకుంటామని సిఐ తెలిపారు.